తపస్య సంవత్సరము 15.01.2016

## నష్టోమోహా స్మృతిర్లబ్ధ - 3

**1. స్వమానము** – నేను నష్టోమోహా స్మృతిస్వరూప ఆత్మను.

**2. యోగాభ్యాసం** – ఈ వారం మనం ప్రతిరోజూ ఒక స్మృతిని తీసుకుని దాని స్వరూపంగా అయ్యే అభ్యాసమును చేద్దాం –

అ. **స్మృతి** – నేను ఈ భువిపై అవతరించిన శాంతి అవతారమును.

**అభ్యాసము** – శాంత స్వరూప ఆత్మనైన నేను పూర్తి ప్రపంచంలో నిరంతరం శాంతి తరంగాలను వ్యాప్తి చేస్తున్నాను.

ఆ. **స్మృతి** – నేను విశ్వ నాటకంలో హీరో పాత్రధారిని.

**అభ్యాసము** – సర్వ విశ్వాత్మలు నన్ను చూస్తున్నాయి. నా సంకల్పం, మాట మరియు కర్మలను ఫాలో చేస్తున్నారు.

ఇ. **స్మృతి** – నేను పవిత్రతా సూర్యుడిని.

**అభ్యాసము** – నేను అంతరిక్షంలో స్థితి అయ్యి పూర్తి ప్రపంచం నుండి అపవిత్రత అనే అంధకారాన్ని దూరం చేస్తున్నాను.

ఈ. **స్మృతి** – భగవంతుడు నా స్నేహితుడు.

**అభ్యాసము** – నా ఖుదా స్నేహితుడిని వతనం నుండి క్రిందకు పిలిచి వారి తోడును, సహయోగాన్ని అనుభవం చేసుకుంటున్నాను.

ఉ. **స్మృతి** – ఇప్పుడు తిరిగి ఇంటికి వెళ్ళాలి.

**అభ్యాసము** – అందుకే నేను దేహము, ప్రపంచంలో ఇరుక్కోకూడదు. చివరకు నాతో వచ్చేది ఏమిటి...?

ఊ. **స్మృతి** – నేను విశ్వానికి ఆధారమూర్తిని, ఉద్ధారమూర్తిని.

**అభ్యాసము** – పూర్తి కల్ప వృక్షం నా వృత్తి, దృష్టి మరియు కృతులతో ప్రభావితం అవుతుంది.

ఎ. **స్మృతి** – నేను మాస్టర్ సర్వశక్తిమంతుడిని.

**అభ్యాసము** – సర్వశక్తిమంతుడైన భగవంతుడు తమ సమస్త శక్తులను నాకు వరదానంగా ఇచ్చారు.

**3. ధారణ - నష్టోమోహా స్మృతిర్లబ్ధ**

– నష్టోమోహా స్మృతిర్లబ్ధగా అవ్వడమే మన అంతిమ లక్ష్యం. స్మృతి స్వరూపులుగా మనం అయినప్పుడే నష్టోమోహులుగా అవుతాము మరియు గౌరవప్రదంగా పాస్ విత్ ఆనర్ అయ్యి మన ఇంటికి వెళ్తాము. గుర్తుంచుకోండి, బ్రాహ్మణులకు స్మృతియే జీవితం, విస్మృతియే మృత్యువు.

**4. చింతన -**

– బాబా మనకు ఏ ఏ స్మృతులను ఇప్పించారు? 108 స్మృతుల మాలను తయారు చెయ్యండి.

**5. తపస్వీల కొరకు** – ప్రియమైన తపస్వీకులారా! పూర్తి సృష్టి చక్రమంతా స్మృతి మరియు విస్మృతి ఆట. స్మృతినిబట్టి స్థితి అని అంటారు. మనమంతా ఆత్మలము అని గుర్తున్నప్పుడు ఈ ప్రపంచం స్వర్గంగా ఉండింది. ఆత్మ అన్న విస్మృతి కలిగినప్పుడు ప్రపంచం నరకంగా అయింది. స్వర్గంలో మన స్మృతి శుద్ధంగా, సమర్థవంతంగా ఉండేది, నరకంలో అశుద్ధంగా, బలహీనంగా ఉంది. మన స్మృతిని మనం పునః శుద్ధంగా మరియు సమర్థవంతంగా తయారు చేసుకోవడానికి బాప్‌దాదా మనకు శ్రేష్ఠ స్మృతులను ఇచ్చారు తద్వారా ఈ ప్రపంచాన్ని మళ్ళీ స్వర్గంగా మార్చవచ్చు. మరి రండి, ఈ శ్రేష్ఠ స్మృతుల స్వరూపులుగా అయ్యి మనం స్వయాన్ని సమర్థ స్వరూపులుగా తయారు చేసుకుందాము.